ప్రజాశక్తి

బుధవారం 1 జనవరి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

కోటి ఆశలతో

కొత్త ఏడాదిలోకి..

- ఆర్థిక సంక్షోభాల నడుమ కూటమి పాలన ఆరంభం
- ఎన్నికల మేనిఫెస్టో అమలుకు కుస్తీలు..
- విద్యుత్ భారాలపై కొనసాగుతున్న ఆందోళనలు
- వెలిగొండ, పారిశ్రామికవాడలపై దృష్టి సారిస్తేనే ప్రయోజనం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వం మారి పోవడం 2024లో ఒక కొత్త అధ్యాయంగా భావించాలి. ప్రజల ఆకాంక్షలు అనేకం ఉన్నాయి. ఆశలూ భారీగానే ఉన్నాయి. తీరే మార్గం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చింది. ఆర్థిక సంక్షోభాల నడుమ కొత్త పాలన ఆరంభమైంది. ఆరు నెలలు దాటినా ఇంకా పాలనను గాడిలో పెట్టే యత్నం చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నారు. మరో వైపు ఖాళీ ఖజానా. ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నో హామీలు ఇవ్వడం, వాటికి ఇప్పుడు ▶ 2లో

● **ప్రజాశక్తి డైరీ ఆవిష్కరణ**



ప్రజాశక్తి-2025 డైరీని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా మంగళవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి.బ్రహ్మం పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి..

(మొదటిపేజీ తరువాయి)

నిధులు అందుబాటులో లేకపోవడంతో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. పాలన ఆరంభంలోనే భారాలూ తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలుగా చూపుతూ విద్యుత్ ఇంధన ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు ప్రజలపై వేశారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు వ్యతిరేకించిన స్మార్ట్‌మీటర్లను ఇప్పుడు గుట్టుగా పెట్టేస్తున్నారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వానికి కొంత ఇరకాటం కలిగించే అంశాలుగా ఉన్నప్పటికీ.. వెనకడుగు వేయడం లేదు. వామపక్షాలు, వైసిపి ఇప్పటికే విద్యుత్ భారాలపై ఆందోళనలు చేపట్టాయి. ప్రభుత్వంపై ఈ ఆరు నెలల్లో పోరాటాలకు ఇదే అంశం ఊతమిచ్చింది. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సవాలుగా మారాయి. మేనిఫెస్టోలో పెట్టిన సూపర్‌సిక్స్ పథకాల్లో ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం ఒక్క టి మాత్రమే అమలులోకి వచ్చింది. ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ప్రకటించారు. మిగతా నాలు గు హామీలు అమలు కావాల్సి ఉంది. రైతులకు రూ.20 వేలు పెట్టుబడి భరోసా, విద్యార్థుల కోసం తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగభృతి వంటివి మిగిలి ఉన్నాయి. కొత్త ఏడాదిలో వీటిపై ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. ఇక జిల్లాలో కీలకమైన అంశాలను పరిశీలిస్తే పాల నాసౌలభ్యం కోసం మార్కాపురం జిల్లాను ప్రకటించారు. కందు కూరు, అద్దంకి నియోజకవర్గాలు ఒంగోలులో కలుపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆరు నెలల్లో వీటిపై చర్చే లేదు. మార్కాపురం జిల్లా కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త ఏడాదిలో కొత్త జిల్లా ఏర్పాటవుతుందా? లేదా? అన్నదీ చూడాలి. మార్చి లోపు కావచ్చునే చర్చ సాగుతోంది. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు మరో కీలక ఎజెండాగా ఉంది. ఇదే ప్రధానం. రెండేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇంకా రూ.4 వేల కోట్లు దీనికి కేటాయించాలి. ఈ ఏడాది కనీ సం రూ.రెండు వేల కోట్లు కేటాయిస్తే వచ్చే ఏడాది మిగతావి కేటాయిస్తే సరిపోయేది. అయితే బడ్జెట్‌లో దీనికి రూ.398 కో ట్లు కేటాయించారు. అంటే దీనిపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని తేటతెల్లమవుతోంది. గతంలో వైసిపి ప్రభుత్వం కూడా ఇదే పంథాలో పోయింది. నిర్వాసితులకు ఇప్పటికీ ప్యాకేజీలు ఇవ్వ లేదు. కనీసం రూ.వెయ్యి కోట్లు అవసరం. గ్రామాలు ఇంకా రిజ ర్వాయర్‌లోనే ఉన్నాయి. పునరావాసం కల్పించాలి. కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. 7 వేల మంది నిర్వాసితులు ఇప్ప టికీ ముంపు గ్రామాల్లోనే ఎటువంటి కనీస సౌకర్యాలు లేకుండా జీవనం సాగిస్తున్నారు. దీనిపై జిల్లా మంత్రులు, ప్రజాప్రతి నిధులు దృష్టి సారించాలి. రెండేళ్ల గడువు చెప్పి దాన్ని వదిలేశా రనే చర్చ సాగుతోంది. ఇక పారిశ్రామికవాడల విషయానికి వస్తే దొనకొండ కారిడార్, కనిగిరి నిమ్జ్‌లు కలగానే మిగిలాయి. వీటిపై ఎన్నికల్లోనూ హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే వీటిపై ఏమీ చర్చ ఉండదు. కనిగిరి నియోజకవర్గంలో రిలయన్స్ సంస్థ బయోఇంధన ప్లాంటును చేపట్టనుంది. ఇదొక్కటి కొత్తగా వచ్చింది. నిమ్జ్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచన కనిపించడం లేదు. ఇంకా ఒంగోలు వద్ద వినామాశ్ర యం తెరపైకి వచ్చింది. దీనిపైనా చిత్తశుద్ధితో ముందుకు పో వాలి. ఇక జిల్లా వెనుకబాటును గుర్తించిన కేంద్రం నిధులు కేటా యించ లేదు. జిల్లాలో వెనుకబాటును అధిగమించేందుకు సమ గ్ర ప్రణాళికలు రూపొందించాలి. ఇంకా ఇంటింటికీ కుళాయి పథకం లక్ష్యాల సాధనలో పూర్తి కాలేదు. సాగునీటి ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. రబీలో వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలు చేయాల్సి ఉంది. జిల్లా డెయిరీని తిరిగి పునరుద్ధరించాల్సి ఉంది. పాలపొడి ఫ్యాక్టరీ మూతపడే ఉంది. సహజవనరుల ఆధారంగా అభివృద్ధికి అనేక అంశాలున్నాయి. వాటిపై దృష్టి సారించాలి. కొత్త ఏడాదిలో జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించే దిశగా అడుగులు వేయాల్సి ఉంది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కొండపి

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పేరుతో నిబంధనలు ఉల్లం ఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని కొండపి సర్కిల్ సిఐ జి.సోమ శేఖర్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు పడపడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం, సౌండ్ బాక్స్‌లతో ప్రజలకు ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. నిబంధనలు అతిక్ర మిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటా మని సిఐ హెచ్చరించారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు



కలర్ బాటిల్ గేమ్ ఆడుతున్న మహిళలు

'ప్రజాశక్తి'లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక ఏడుగుండ్లపాడులోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మంగళ వారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజాశక్తి సిబ్బంది, వారి కుటుంబసభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులతో కలర్ బాటిల్స్ గేమ్, మ్యూజికల్ ఛైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధికి సిబ్బంది సమిష్టి కృషే కారణమని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి.బ్రహ్మం, సమన్వయకమిటీ సభ్యులు ఆర్.తారకరామారావు, ఎం.వివేకానంద, ఎ.బ్రహ్మయ్య, ప్రజాశక్తి మిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఖాద్రి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ప్రజాసంఘాల నాయకులు జాలా అంజయ్య, కంకణాల ఆంజనేయులు, జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఉబ్బా ఆదిలక్ష్మి, రఘురాం, కాలం సుబ్బారావు, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు కె.బాలచంద్రం, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఇన్‌ఛార్జి పొణకల రజని, మొగిలిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం




కుర్చీ ఆట ఆడుతున్న మహిళలు

కోటేశ్వరరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో వాటర్ వర్క్స్ హెల్పర్‌గా గత 40 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ మంగళవారం పదవీ విరమణ చేసిన పోకల కోటేశ్వరరావుని పలువురు ఘనంగా సన్మానించారు. రంగారాయుడు చెరువు మీద వాకర్స్ ప్రతినిధులు, సిఐటియు ప్రతినిధులు ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కోటేశ్వరరావు గత 40 సంవత్సరాలుగా తన ఉద్యోగాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించారని కొనియాడారు. మున్సిపల్ యూనియన్ స్థాపించడంలో ఆయన కీలకంగా పని చేశారని చెప్పారు. వంట వారి కాలనీలో సిఐటియు ఆఫీస్ స్థలాన్ని కాపాడటంలో కోటేశ్వరావు కుటుంబం ఎంతగానో సహాయపడిందని తెలిపారు. ఆయన శేష జీవితంలో ఆరోగ్యంగా ఉండి, యూనియన్ల నిర్వహణకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ యక్కల తులసీరావు మాట్లాడుతూ విధులు నిర్వహించడంలో కోటేశ్వరావు ఎంతో బాధ్యతాయుతంగా ఉంటారని వివరించారు. ఆయన ఉద్యోగం రెగ్యులర్ కావడానికి తాను అప్పట్లో సహకరించానని గుర్తు చేసుకున్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోటేశ్వరరావుకు ఏ పని అప్పజెప్పినా క్రమశిక్షణతో పని చేస్తారని చెప్పారు. తను విధులు నిర్వహిస్తూనే కుటుంబానికి, యూనియన్ కార్యక్రమాలకి తగిన సమయం కేటాయించే వారిని చెప్పారు. ఆయన సేవలు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు దంపతులను మున్సిపల్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు, వాకర్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, నగర నాయకులు జీ రమేష్, మైకేబుల్ ఎండి కె విశ్వసేన్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్ప రెడ్డి, ఎస్ దాని, పోకూరి శేషారావు, మున్సిపల్ యూనియన్ నాయకులు కొర్నిపాటి శ్రీనివాసరావు, కే సామ్రాజ్యం, ఆళ్ల రామాంజనేయులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం నుంచి డిఈఈ అనిల్, ఏఈలు రాజశేఖర్, చంద్రశేఖర్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, లైటింగ్ సూపర్‌వైజర్ నారాయణరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కోటేశ్వరరావును సన్మానిస్తున్న నాయకులు

ఉమ్మడి ప్రకాశం అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-మేదరమెట్ల: ఉమ్మడి ప్రకాశం అండర్ 12 క్రికెట్ జట్టును మంగళవారం ఎంపిక చేసినట్లు పిడిసిఎ ప్రధాన కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. కొరిసపాడు మండలం రావినూతల గ్రామంలోని ఆర్‌ఎస్ సిఏ స్టేడియంలో రెండు రోజుల నుంచి పోటీలు నిర్వహించిన తదుపరి మంగళవారం 16 మంది క్రీడాకారులతో అండర్-12 జట్టును ఎంపిక ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 9వ తేదీ నుంచి కృష్ణా జిల్లాలోని మూలపాడు స్టేడియంలో ఆడుతారని తెలిపారు. ఎంపికైన వారిలో బి.లోకేష్ (కెప్టెన్), ఎం.గగన్ (వైస్ కెప్టెన్), ఎం.వర్షిత్, కె.సురజ్, పి.ప్రణీత్, బి.అభిలేష్, ఎస్ కె మౌసిక్, వి.మనీష్, టి.సుశాంత్ తేజ్, కె.తారకరామా, స్టాండ్‌బైగా యు.వి.వశిష్ట, యు.రోషన్, శివ సాయి, విక్కీ, జస్వాత్ ఉన్నారు.

8 నుంచి సంక్రాంతి క్రికెట్ కప్ పోటీలు

ప్రజాశక్తి- మేదరమెట్ల

మండలంలోని రావినూతల గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ప్రతిఏటా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సంవత్సరం 31వ సంక్రాంతి కప్‌ను శ్రీ భ్రమరా సంక్రాంతి కప్ 2025గా జనవరి 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరపనున్నట్లు రావినూతల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ పోటీలు 20-20 ఫార్మాట్‌లో నాకౌట్ సిస్టంలో జరుగుతాయన్నారు. ఈ పోటీలలో 15 జట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, రెండో బహుమతిగా రూ.2 లక్షలు, మూడో బహుమతిగా రూ.లక్ష బహుమతులు ఉండగా, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ ఫీల్డర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాన్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ బహుమతులు కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రికెట్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్ సిఏ కార్యదర్శి మోపర్తి శేషారావు, రామినేని శ్రీనివాసరావు, చేబ్రోలు నాగేశ్వరరావు, యడ్లపూడి నరసింహారావు, కారుసాల బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మాజీమంత్రి సురేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాశక్తి-కొండపి

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కొండపి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుతూ ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 1వ తేదీన వైసిపి కార్యకర్తలకు, ప్రజలకు సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

వెంకుపాలెం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు మండలంలోని వెంకుపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, మాజీ ఎంపిటిసి ముళ్ళమూరి వెంకటేశ్వర్లు (63) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన గత పది రోజుల నుంచి అనారోగ్యంగా బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ముళ్ళమూరి వెంకటేశ్వర్లు పొన్నలూరు హైస్కూల్‌కు, జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పలువురు కొనియాడారు. పలువురు నాయకులు ఈయన మృతిపట్ల సంతాపం తెలియజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



బోల్తాపడిన లారీ

అరటిపండ్ల లారీ బోల్తా

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

అరటి పండ్ల లోడుతో వెళుతున్న లారీ బోల్తాపడిన సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. కొమరోలు మండలంలోని ఎర్రపల్లి-కొమరోలు గ్రామాల మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న గజ్జలకొండ వారి కళ్యాణ మండపం వద్ద మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. అరటిపండ్ల లోడుతో తాడిపత్రి నుంచి ఒరిస్సాకు వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రహదారి పక్కన బోల్తా పడింది. లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కొమరోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఫైనాన్స్ సంస్థల నుంచి పేదలను కాపాడాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి -పంగులూరు

ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల దోపిడీని అరికట్టి, అధిక వడ్డీల బారినుంచి పేదలను రక్షించాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. పంగులూరు మండలంలోని బయట మంజులూరు గ్రామ దళిత కాలనీలో మంగళవారం గంగయ్య పర్యటించారు. బయట మంజులూరు, భగవాన్ రాజుపాలెం గ్రామాల దళితులు ఫైనాన్స్ కంపెనీల దోపిడీకి గురవుతున్నారని గంగయ్య అన్నారు. వీరంతా కౌలు రైతులని, పంట నష్టాల నుంచి బయటపడటానికి ఇళ్లను తనఖా పెట్టి అధిక వడ్డీలకు అప్పులు చేసి అప్పుల సుడిగుండంలో చిక్కుకున్నారన్నారు. ఈ గ్రామాల్లో ఫైవ్‌స్టార్, ఐబిఎఫ్ఎల్, వెరిటాస్ కంపెనీలు అప్పులు ఇచ్చాయని చెప్పారు. ఒక కిస్తీ కట్టకపోయినా విపరీతమైన పెనాల్టీలు వేస్తున్నారని, రికవరీ ఏజెంట్లు ఒత్తిడికి తట్టుకోలేక ఇళ్లు వదిలి పోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని గంగయ్య డిమాండ్ చేశారు. ప్రైవేటు కంపెనీల దోపిడీని అరికట్టాలని కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకు లోన్లు ఇచ్చి ఆదుకుంటే ప్రైవేట్ అప్పుల కోసం వెళ్లరని గంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, శాఖ కార్యదర్శి పి.సుబ్బరాజు, రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.




దళితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

జీవనోపాధికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగుటూరు బీసీ కాలనీ చెందిన పెద్దకత్తుల వల్లూరమ్మ పుట్టుకతో మరుగుజ్జుగా అంగవైకల్యంతో జన్మించింది. ఈమెకు జీవనోపాధి నిమిత్తం చిల్లర దుకాణం ఏర్పాటుకు సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ కార్యాలయంలో రూ.40 వేలను మురళీకృష్ణ ద్వారా అందజేశారు. ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌బాషా మాట్లాడుతూ నూకవరపు దేవాన్స్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, జనసేన శ్రీనివాసరావు చెన్నారెడ్డి రామయ్య చౌదరి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మండవ మురళీకృష్ణ

మండవ రమణయ్యకు మాదాసి నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం మిట్టపాలెం గ్రామస్తులు మండవ రమణయ్య దశదినకర్మకు కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిట్టపాలెం గ్రామ ఉపసర్పంచ్, వైకాపా నాయకులు మండవ మాలకొండయ్య, మండవ సుబ్బారావు, మండవ శ్రీనివాసులు, మండవ వెంకటేశ్వర్లు, రావెళ్ల వెంకటరమణయ్య, కల్లూరి సుబ్బారావు, మద్దినేని వర ప్రసాదు, మలసాని శ్రీనివాసులు, స్వర్ణ వెంకటనరసింహం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తపట్నం మండల నాయకులు శ్రీను, కోటేశ్వరరావు, పోలయ్య, కొండయ్య పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం క్యాలెండర్‌ను వెంకట రమణ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ డివైఎఫ్ఐ నిరంతరం యువత కోసం కృషి చేయటమే కాకుండా క్యాలెండర్ ద్వారా దేశభక్తి ఉన్న నాయకుల ఆశయాలను యువతలోకి తీసుకువెళ్లడం శుభ పరిణామమన్నారు. 2025 సంవత్సరంలో యువత తమ ఆశయం చేరుకోవాలని, యువత చెడు వ్యసనాలు దూరంగా ఉంటూ, డ్రగ్స్ రహిత జిల్లా కోసం కృషి చేయాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, కొత్త ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. డివైఎఫ్ఐ సమస్యలపై పోరాటాలు చేస్తుందని, వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, ఎస్‌కె హరికృష్ణ, టి.ప్రవీణ్ హేమంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో డీఎంహెచ్‌వో తనిఖీ

ప్రజాశక్తి-కొత్తపట్నం



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

మండలంలోని కొత్తపట్నం, ఈతముక్కల ఆరోగ్య కేంద్రాల్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీ లోనిఓపీ విభాగము, ఐపీ విభాగము, డెలివరీ విభాగాలను సున్నితంగా పరిశీలించారు. లేబరేటరీలో పరీక్షలు జరుగుతున్న తీరును ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు అన్ని పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం పిహెచ్‌సి డాక్టర్ పి.రమ్య దీపిక, ఈతముక్కల పీహెచ్‌సీ డాక్టర్ నవ్య రెడ్డి, సిహెచ్‌వో ఓంకార్, సూపర్‌వైజర్లు, స్టాఫ్‌నర్సులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో మహాలక్ష్మి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండల ప్రజాశక్తి క్యాలెండరును మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్‌డివో వై.మహాలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బి.శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచి ఆకర్షణగా క్యాలెండరు తీసుకురావడం అభినందనీయమన్నారు. నిత్యం ప్రజలపక్షం వహిస్తూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజాశక్తి మరింత ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాసమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజాశక్తి రంగులతో, నాణ్యతతో కూడిన క్యాలెండరును తీసుకురావడం గొప్పవిషయమన్నారు. ఈ కా ర్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్, వ్యవసాయాధికారి పి.వెంకట్రావు, ఒమ్మెవరం కార్యదర్శి రబ్బానీ, టైపిస్ట్ కె.ఉమాదేవి, ఏఎస్ఐ సుబ్బారావు, రైతురు తిరపతిరెడ్డి, మహిళా కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా చీమకుర్తి హరిహర క్షేత్రంలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

చిన్నారులు బడిలోనే ఉండాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

చిన్నారులు బడిలోనే ఉండాలని.. పనిలో కాదని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఇవాంజలిన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పుగుండూరు హైస్కూల్, మద్దిరాలపాడు ఎయిడెడ్ హైస్కూల్‌లో కిశోర బాలబాలికలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని, బాల్యవివాహాలు వలన కలిగే అనర్థాలు, బాలకార్మికులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

'నూతన' సందడి





న్యూ ఇయర్ సందర్భంగా ఒంగోలు నగరంలో పలు బేకరీలు పలు ఆకృతులలో కేకులు తయారు చేసి అమ్మకానికి ఉంచాయి. కేకులు కొనేందుకు ప్రజలు ఆసక్తి కనపరిచారు. స్వీట్ షాపులు, పూల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

ప్రజాశక్తి-ఒంగోలు ఫొటోగ్రాఫర్









ప్రచార జాతా నిర్వహిస్తున్న నాయకులు

యుటిఎఫ్ ప్రచార జాతా

ప్రజాశక్తి-మార్టూరు

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పాపారావు, అడుగుల శ్రీనివాసరావు కోరారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకినాడలో జనవరి 5,6,7,8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు, విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనం దగ్గర యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ప్రచారజాతాలో యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు యెహోషువ,లక్ష్మీకాంత్, బల్లికురవ, సంతమాగులూరు మండల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపల్లె : జనవరి5,6,7 తేదీల్లో కాకినాడలో నిర్వహిస్తున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ బైకు ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి అడుగుల.శ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బాగుండాలని ఉపాధ్యాయులు ,ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ 50 సంవత్సరాలు పోరాటాన్ని పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలని కోరుతూ యుటిఎఫ్ జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.సాయి ప్రసాద్, కె.శివశంకర్, యుటిఎఫ్ రేపల్లె మండల, రేపల్లె పట్టణం నగరం, నిజాంపట్నం, మండలాల నాయకులు వాకా సుబ్బారావు, గలభ శ్రీనివాసరావు, గణేష్,రవీంద్ర, రాజభూషణం రమణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-పర్చూరు

గుంటూరు బృందా వన గార్డెన్స్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియం లో ఇటీవల ఆరవ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పర్చూరు మండలం చెరుకూరు జడ్‌పి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్.విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని సత్తా చాటారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ 45 ప్లస్ విభాగంలో లాంగ్ జంప్‌లో బంగారు పతకం, 110 మీటర్ల హర్డిల్స్‌లో వెండి పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించాడు. కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. పతకాలు సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డిని ఎంఇఒ వెంకటరామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ కేరళలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయభాస్కర్ రెడ్డి పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఇఒ

విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి- ఇంకొల్లు

2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2024వ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ మండల పరిధిలోని పిలుపులపాడు ఎంపిపి పాఠశాల విద్యార్థులు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులోని వైఆర్ హైస్కూల్‌లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలల స్థాయిలో ఎంపికైన సైన్స్ ప్రాజెక్టు మండల స్థాయిలో ప్రదర్శించారు. విద్యార్థి వ్యక్తిగత విభాగంలో నాగులపాలెంలోని బిఆర్అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆటోమేటిక్ ప్రొటెక్షన్ ఆఫ్ క్లాత్ ఫ్రం రైన్ సైన్స్ ప్రాజెక్ట్ ప్రథమ బహుమతిని సాధించింది. గ్రూప్ విభాగంలో అన్నంబోట్లవారిపాలెం జడ్‌పి స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన హిమో డయాలసిస్ ప్రాజెక్టు ప్రథమ బహుమతికి ఎంపికైంది. జిల్లాస్థాయిలో నిర్వహించే సైన్స్ ప్రదర్శనకు ఈ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. తొలుత వైజ్ఞానిక ప్రదర్శనలను ఎంఇఒ వెంకటరామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితనలేప పాల్గొన్నారు.

యద్దనపూడి : యద్దనపూడి ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రదర్శ నిర్వహించారు. ఐదు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సందర్భంగా సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఇఒ గోపి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో మేథాశక్తి, ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు దేవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన అంశాలు వారికి ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. వ్యక్తిగత ప్రదర్శనల విభాగంలో యనమదల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు కార్తీక్, మేఘన ప్రథమ, ద్వితీయ, జాగర్లమూడి ఉన్నత పాఠశాల విద్యార్థి సందీప్ తతీయ బహుమతిని సాధించాడు. గ్రూపు ప్రదర్శనల విభాగంలో విమల గురుకుల పాఠశాల విద్యార్థిని కీర్తన ప్రథమ, యద్దనపూడి పాఠశాల విద్యార్థిని ద్వితీయ బహుమతిని సాధించారు. అనంతరం విజేతలకు ఎంఇఒ గోపి, ప్రధానోపాధ్యాయుడు దేవేంద్రరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, శ్రీలత, అనూరాధ, విజయలక్ష్మి , ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యా వైజ్ఞానిక సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శించినారు. ఈ ప్రాజెక్టులను ఎంఇఒ జయరాజు, విశ్రాంత సైన్స్ ఉపాధ్యాయుడు మేడూరి సత్య నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పర్చూరులో ప్రాజెక్టులను సందర్శిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు


ఇంకొల్లులో సైన్సు ప్రాజెక్టుల ప్రదర్శన


రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -బాపట్ల

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు షేక్ సలీమా తెలిపారు. ఈస్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నందిరాజుతోట సచివాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, గ్రామ రెవెన్యూ అధికారి షేక్ కాలేషా , గ్రామస్తులు కందుల బాబు, చలమయ్య, అద్దంకిశ్రీనివాసరావు, నక్కా జయశీలరావు పాల్గొన్నారు.

రేపల్లె : భూముల సమస్యలను పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని పోటుమెరక గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు భూముల కొలతలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్‌లైన్‌లో నమోదు, భూసర్వేలపై అర్జీలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఎస్‌డబ్ల్యుఒ సత్యనారాయణ, కె.అనిత హౌసింగ్ ఎఇ, ఆర్ఐ పి.రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరు : మండల పరిదిలోని జూలపాలెం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి, తహశీల్దారు బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య, మండల కమిటీ సభ్యుడు బోనిగల సుబ్బారావు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకటరామయ్య మాట్లాడుతూ లంక గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ విధానాలు రైతుల నడ్డి విరిసే ఉన్నాయని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. భూమి ఆన్‌లైన్‌లో నమోదు కాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సిపిఎం మండల కమిటీ సభ్యుడు సుబ్బారావు మాట్లాడుతూ జువ్వలపాలెం పంచాయతీ పరిధిలో రెండు ఎస్‌సి కాలనీల్లో దాదాపు 700 మంది జనాభా ఉన్నట్లు తెలిపారు. 90 సంవత్సరాల క్రితం వారికి ఇచ్చిన శ్మశాన వాటిక నేడు ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.


కొల్లూరులో అర్జీ అందజేస్తున్న సిపిఎం నాయకులు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దారు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రజాశక్తి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దారు కె. రవిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రాఘవరావు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-పర్చూరు :

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు హెచ్చరించారు. మద్యం అధిక ధరలకు విక్రయిస్తుంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. పర్చూరు ఎక్సైజ్ స్టేషన్‌ను మంగలవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం పర్చూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపుల లైసెన్సు దారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా దేవతదత్తు మాట్లాడుతూ మద్యం షాపుల్లో విక్రయాలు నిబంధనల మేరకే జరుపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ భుజం గరావు, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- అద్దంకి : ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వరికి మద్దతు ధరగా గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు రూ. 2320 ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రోజీ,ప్రియాంక, రైతులు పాల్గొన్నారు

కారంచేడు : రైతులు పంటలకు బీమా నమోదు చేసుకోవాలని ఎఒ కె.సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని కారంచేడు, కుంకులర్రు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రబీ సీజన్ నుంచి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటిఎం హారిక, జ్యోతి, భవాని, లలిత, షఫీయా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు.

ఈనెల 28 నుంచి ఫిబ్రవరి1 వరూ ఉత్తరాఖండ్ రాష్ట్రం నిర్వహిస్తున్న 28వ జాతీయ క్రీడలలో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురుషుల ఖోఖో జట్టు క్రీడాకారుల ఎంపిక మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో పంగులూరు లోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలోని ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో 13 జిల్లాల నుంచి 37 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ తరపున అబ్జర్వర్‌గా నెల్లూరు డిఎస్‌డిఒ ఆర్కే యతిరాజు, ప్రకాశం జిల్లా ఖోఖో కోచ్ డిఎల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాశీ విశ్వనాథరెడ్డి, గుంటూరు జిల్లా ట్రెజరర్ పీడీ వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ ట్రెజరర్ హనుమంతరావు, రైల్వే జాతీయ క్రీడాకారుడు కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 25 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరికి జనవరి 1 నుంచి 25 వరకూ కోచింగ్ క్యాంపును, స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ అకాడమీలో శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి తెలిపారు. ఈ జట్టుకు కోచ్‌లుగా డిఎల్.రెడ్డి., అపర్ణ కోచ్‌లుగా, అసిస్టెంట్ కోచ్‌గా రైల్వే శ్రీనివాస్ వ్యవహరిస్తారని తెలిపారు.


జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

లబ్ధిదారుల కళ్లలో ఆనందం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ఒంగోలులో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పింఛన్ తీసుకునే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 5వ డివిజన్ గోపాల్‌నగర్‌లో ఎమ్మెల్యే జనార్ధనరావు పర్యటించారు. స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరం ముందు రోజే పెన్షన్ల పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో..

ఒంగోలు నగరంలోని 29వ డివిజన్‌లో తెలుగు నాడు రాష్ట్ర డ్వాక్రా, అంగన్‌వాడీ కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. పెద్దిశెట్టి వరలక్ష్మి ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు మండలంలోని సుంకిరెడ్డి పాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమలు సాంబశివరావు, కర్ణ కోటిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు టి.మహేంద్ర, పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాదు, మండవ మురళి పాల్గొన్నారు.



పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల



సుంకిరెడ్డిపాలెంలో పింఛను అందజేస్తున్న మంత్రి స్వామి

మద్దిపాడు: మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రూ.4 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తహశీల్దార్ సుజన్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, ఉపసర్పంచ్ ముళ్ళూరి మురళి, ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, టీడీపీ నాయకులు పాటిబండ్ల అజయ్ బాబు, రఘురాం, క్లస్టర్ ఇంచార్జి దైవభత్తిన ప్రసాదరావు, మండవ గోపి చంద్, చింతల శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పాటిబండ్ల అంజమ్మ, పాటిబండ్ల శ్రీనివాసరావు, ముళ్ళూరి పవన్, కొత్తిమీర సువార్తమ్మ, బొమ్మల శ్రీనివాసరావు, గోరంట్ల వెంకట్రావు, నూతక్కి శ్రీనివాసరావు రాయపాటి పవన్ కుమార్, వరపల శ్రీధర్ బాబు, బొమ్మినేని శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

టంగుటూరు: కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చినప్పటి నుంచి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఒంటరి మహిళల ఫించను ఇంటివద్దనే ఈ ప్రభుత్వం అందిస్తుందని సర్పంచి నర్రా శైలూష తెలిపారు. మండలంలోని సూరారెడ్డి పాలెంలో మంగళవారం ఉదయం నుంచి సర్పంచి ఆధ్వర్యంలో ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శైలూష మాట్లాడుతూ గతంలో భర్త చనిపోతే వితంతు పింఛను తీసుకోవడానికి ఆరు నెలలు సమయం పట్టేదని, ప్రస్తుతం భర్త చనిపోయిన నెలలోనే పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారెడ్డిపాలెం ఉపసర్పంచి మెలకలపల్లి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాధిక, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి: కొండపి మండలంలోని అన్ని గ్రామాలలో పింఛను పంపిణీ మొదటి రోజే 96 శాతం పూర్తి అయిందని ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు, సచివాలయ సిబ్బంది ఉదయం 5 గంటల నుంచే పింఛను పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారు. పించన్ పంపిణీ కార్యక్రమాన్ని హౌసింగ్ పీడీ పెరుగు శ్రీనివాస ప్రసాదు పరిశీలించారు. ముందుగానే పింఛను ఇవ్వడం వలన పెన్షన్‌దారుల ముఖంలో ఆనందం కనిస్తుందని తెలిపారు.

నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరులో పింఛన్ల పంపిణీని ఎంపీడీవో వై.మహాలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ముందుగానే పించన్ల పంపిణీకీ శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలో 90 శాతం పంపిణీ చేసినట్లు తెలిపారు.



సూరారెడ్డిపాలెంలో ఫించను అందజేస్తున్న సర్పంచి శైలూష



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్



మాట్లాడుతున్న దామచర్ల సత్య

'పిఎం సూర్య ఘర్'తో వెలుగులు

మంత్రి బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి ఒక్కరూ పిఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో పిఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల ఉపయోగాలు గురించి రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య వివరించారు. సోలార్ రూఫ్ టాప్‌కి కిలోవాట్‌కి రూ.30 వేలు, 2 కిలోవాట్‌కి రూ.60 వేలు, 3 కిలోవాట్‌కి రూ.78 వేలు సబ్సిడీ అందజేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యకమంలో తర్పునాయుడుపాలెం గ్రామ ఉపసర్పంచి డాలు వెంకటరావు, అధికారులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దశ్యం

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం ఆధ్వర్యంలో మోడరన్ ఐ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ సహకారంతో స్థానిక రాంనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి, డాక్టర్ అర్పణ షాఫర్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లల్లో వచ్చే ఇబ్బందుల్లో కంటికి సంబంధించినవే ఎక్కువ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ ఏ.శ్రీనివాసరావు, సిబ్బంది ఏ.కిరణ్ కుమార్, జి.ఉదయ్ కుమార్, వై.ప్రసాద్, పాఠశాల ఇన్‌ఛార్జి డి.మధు, సిబ్బంది, క్లబ్ అధ్యక్షులు లయన్ చిట్టిబాబు, కార్యదర్శి లయన్ డాక్టర్ మీరావలి, కోశాధికారి లయన్ దాసరి కరుణాకర్, క్లబ్ గైడింగ్ లయన్ డా.షాకీర్, క్లబ్ పూర్వ అధ్యక్షులు లయన్ డాక్టర్ లంకా ప్రసన్న కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న దృశ్యం

క్విస్ ఫార్మసీ అధ్యాపక బృందం పరిశోధనకు పేటెంట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపక బృందం చేసిన ఒక పరిశోధనకు పేటెంట్ జారీ అయ్యింది. కెమిస్ట్రీ విభాగంలో ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, డాక్టర్ స్వాతి, ఆర్‌వి.ఎస్. మౌనిక చేసిన ఎఫెక్టివ్ సింథసిస్ అండ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్స్ ఆఫ్ పైరెజోలైల్ ఇండోలిన్ 3 ఒన్స్ డెరివేటివ్స్‌కి పేటెంట్ జారీ అయ్యింది. నొప్పి, వాపు, జ్వరం తగ్గించేందుకు ఈ కొత్త ఆవిష్కరణ ఉపయోగపడుతుందని అధ్యాపక బృందం చెప్పింది. రానున్న రోజుల్లో ఇలాంటి ఆవిష్కరణలు మరిన్ని చేస్తామని అధ్యాపక బృందం తెలియజేసింది. పరిశోధనలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్న కాలేజీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అభినందించారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని దాచురి రామిరెడ్డి, అనసూర్యమ్మ ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం రాత్రి 2025 నూతన సంవత్సర డైరీలు, వాల్ స్టిక్కర్స్, సిఎల్ బుక్స్, క్యాలెండర్‌ని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు ఆవిష్కరించారు. జి.వీరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.కేశవరాజు, జిల్లా కార్యదర్శి కొల్లూరి వెంకయ్య, మండల గౌరవ అధ్యక్షులు తన్నీరు సాంబశివరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కోటపాటి నారాయణ, సిఐటియు నాయకులు టీ.రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జరుగుమల్లి అధ్యక్షులు జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ హరిబాబు

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజన

ప్రజాశక్తి-కొత్తపట్నం

విద్యార్థుల్లో సృజనాత్మకతను వైజ్ఞానిక ప్రదర్శనలు వెలిగితీస్తాయని ఎంఈవోలు టి.తులసి కుమారి, పద్మావతి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అబ్దుల్ కలాం వైజ్ఞానిక ప్రాంగణంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఎంఈవోలు తులసి కుమారి, పద్మావతి, హెచ్ఎం ఎం.శ్రీదేవి వైజ్ఞానిక ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయవచ్చన్నారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీలోని విద్యార్థులు 30 ప్రదర్శనలు ఇచ్చారు. ఇండివిద్యువల్‌గా 11, గ్రూప్‌గా 17, ఉపాధ్యాయుల తరుపున రెండు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఉపాధ్యాయ విభాగంలో మొదటి స్థానం ఈతముక్కల ఉన్నత పాఠశాల వారు ప్రదర్శించిన సైన్స్ డిక్షనరీ ఆన్‌లైన్ సైన్స్ గేమ్, రెండో స్థానంలో కొత్తపట్నం ఉన్నత పాఠశాల నిర్వహించిన గణితంపై ఆకారాలు, ఆకృతులు, ఓరిగమీ ప్రదర్శన నిలిచాయి. విద్యార్థుల విభాగంలో సింగిల్ విభాగంలో మొదటి స్థానం కేజీబీవీ, ద్వితీయ స్థానంలో అల్లూరు ఉన్నత పాఠశాల, గ్రూప్ విభాగంలో మొదటి స్థానం అల్లూరు విద్యార్థులు ప్రదర్శించిన 'డోంట్ వర్రీ బాస్, ఐయాం హియర్', కొత్తపట్నం విద్యార్థులు ప్రదర్శించిన 'ఆటోమేటిక్ ప్రొటెక్షన్ ఆఫ్ క్లాత్' నిలిచాయి. వీరు వచ్చేనెల జనవరి 3న జరిగే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తిరుపతయ్య, ఉపాధ్యాయులు శివ, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న ఎంఈవోలు

ప్రజలకు దామచర్ల సత్య నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కొండపి



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 1వ తేదీ బుధవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి తూర్పు నాయుడుపాలెంలోని ఐఓసీ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయంలో ప్రజలకు, అభిమానులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.



జెండాలతో నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-దర్శి

కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని, ఉపాధ్యాయుల భవిష్యత్ కార్యాచరణ, తీర్మానాలను రాష్ట్ర సభలో తీర్మానాలు జరుగుతాయని, అనేక మంది మేధావులు, ప్రముఖులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొంటారని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అబ్దుల్‌హై తెలిపారు. కనీస హక్కుల సాధనకై కదం తొక్కా లని, రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ జాతాను ప్రారంభించారు. కనిగిరిలో మంగళవారం ప్రారంభమై పొదిలి మీదుగా సాయంత్రం 5 గంటలకు దర్శి యుటిఎఫ్ భవన్ వద్దకు చేరుకుని ర్యాలీగా, గడియార స్తంభం సెంటర్ వరకు నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, పొదిలి డివిజన్ కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ ఖాసింవలి, జి కోటేశ్వరరావు, దర్శి మండల ప్రధాన కార్యదర్శి పి ఖాసిం, సహాధ్యక్షులు అట్లూరి రామారావు, గౌరవ అధ్యక్షులు ఎం యల్లమందారెడ్డి, దొనకొండ మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంజీనాయక్, కురిచేడు మండలం నుంచి డి లక్ష్మయ్య, మనికుమార్, తాళ్లూరు నుంచి ఎస్ తిరుపతిరెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.



భైరవకోనలో కనిగిరి డిఎస్పీ మహేశ్వరరావు

భైరవకోనలో డీఎస్పీ పూజలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రముఖ పర్యటన క్షేత్రమైన భైరవకోనలో మంగళవారం కనిగిరి డిఎస్పీ మహేశ్వరరావు సందర్శించారు. ముందుగా జలపాతాన్ని వీక్షించి అనంతరం ప్రముఖ దుర్గా అమ్మవారిని, కాలభైరవుడు, శివుడిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో ఆయనను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇఒ వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ళ శ్యాంసుందర్‌రాజు ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

బూచేపల్లి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దర్శి

నియోజకవర్గం, జిల్లా ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - దర్శి

స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. అనంతపురం జిల్లా 3వ టౌన్‌లో సిఐ వలన శేషాద్రి అనే సీనియర్ న్యాయవాది మరణించడంకు కారణమైన సిఐపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పఠాల సురేష్, నరసింహ, శ్రీనివాసరెడ్డి, గడ్డి శ్రీనివాసులు, రమణరెడ్డి, మనోరమ్మ, రమేష్, రంగా, రామాంజనేయులు, రాజశేఖర్, బసవేశ్వరరావు పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ విన్నపాలకు సిఎం చంద్రబాబు సానుకూలత

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని యలమంద గ్రామంలో పెన్షన్ల పంపిణీకి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలను ఆయనకు విన్నవించారు. మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం లేకుండా దొనకొండ, దర్శి మధ్య రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దర్శి పట్టణంలో అన్నా క్యాంటీన్ వెంటనే ఏర్పాటు చేయాలని, గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులను మంజూరు చేయాలని కోరారు. దొనకొండ పారిశ్రామిక అభివృద్ధి, దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, దర్శి పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు, శాశ్వత తాగునీరు, సాగునీరు అందించే విధంగా నీటి అవసరాలు తీర్చాలని కోరారు. ఇలాంటి అంశాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. మనం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఏడు నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలను ముఖ్యమంత్రికి ఆమె వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి దర్శి అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.



చంద్రబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

యాజమాన్య పద్ధతులు పాటించాలి



మొక్కజొన్న పంట పరిశీలిస్తున్న ఎఒ బి ప్రసాదరావు

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని విఠలాపురం, మల్కాపురం గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారి బి ప్రసాదరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జిల్లాధికారి ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పుల వలన మొక్కల్లోని వివిధ దశల్లో అనూహ్యమైన మార్పులు వస్తాయని అన్నారు. వాటిని గుర్తించి యాజమాన్య పద్ధతులు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఎఓ శ్రీనివాస నాయక్, ఎటిఎం కె రామిరెడ్డి, విఎఎలు అశోక్, నాగరాజు నాయక్, రైతులు పాల్గొన్నారు.

సిఎస్ పురం : మండలంలోని పెద్దగోగులపల్లి, ఆర్‌కె పల్లి గ్రామాల్లో ఎఒ బి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగు చేసిన కంది, మినుము, వరి పంటలను పరిశీలించారు. వాస్తవంగా సాగు చేసిన రైతులు తప్పని సరిగా పంట నమోదు చేయించుకోవాలని కనిగిరి ఎడిఎ ఎగ్గోని వెంకటరమణ తెలిపారు. కంది పంటలో తీసుకోవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. పంట నమోదు చేయుట వలన కలుగు ప్రయోజనాలు వివరించారు. వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. అనంతరం మినుము పంటలో పంట కోత ప్రయోగాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎఇఒ పావలి శ్రీనివాసులు, విఎఎ వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



పెద్దగోగులపల్లిలో పంట పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సిఎస్ పురం

రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి తోడేటి పెద్దఅల్లూరయ్య తెలిపారు. మండలంలోని చెన్నపునాయునపల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముటేషన్, ఆన్‌లైన్, భూ సర్వే కోసం 21 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యాలయాలు చుట్టూ రైతులు తిరగకుండా రెవెన్యూ సదస్సుల ద్వారా రైతు సమస్యలు పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సదస్సులను తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యనమల పెదసుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దార్ ధర్మతేజ, విఆర్‌ఓ ఓబులపతి పాల్గొన్నారు.

దర్శి : మండలంలోని జముకులదిన్నె, అన్నవరం గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 9 అర్జీలు వచ్చినట్లు స్థానిక తహశీల్దార్ ఎం శ్రావణకుమార్ తెలిపారు. జముకులదిన్నెలో 4 అర్జీలు, పట్టదార పాస్ పుస్తకాలు, సర్వే రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అన్నవరంలో 5అర్జీలు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ కోసం దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలలో డిటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ పి శ్రీనివాసరావు, విఆర్‌ఓలు మురళి, నాసర్, మస్తాన్, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ఎద్దలల్లూరయ్య



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్ పురం ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, ఇతర టిడిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక వాస్తవాలను వెలికితీస్తూ పేద ప్రజలకు అండగా నిలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జి నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, బొబ్బురి రమేష్, బత్తుల వెంకటాద్రి, సిహెచ్ వెంకటరెడ్డి, రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, కోటగిరి శ్రీను, పఠాన్ ఖాజా, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సైన్స్‌ఫెయిర్‌లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-తాళ్లూరు

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం సాధిస్తే రూ.10వేలు బహుమతిగా ఇవ్వనున్నట్లు స్థానిక ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ మండల స్థాయి కార్యక్రమం ఎంఇఒలు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించారు.మండల స్థాయిలో బుద్ధికూరపాడు 7వ తరగతి విద్యార్థి జాషువా చేసిన గ్లోబల్ వార్మింగ్‌ను జిల్లా సైన్స్‌ఫెయిర్‌కు ఎంపిక చేశారు. ప్రజానగరం చెందిన గోవర్ధన్, అర్జున్‌లు ప్లాస్టిక్ నష్టాలు గురించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఉపాధ్యాయులు పౌష్టికాహారం గురించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు చప్టా వద్ద గుంతలు పూడుస్తున్న సిబ్బంది

గుంతలు పూడ్చిన సిబ్బంది

ప్రజాశక్తి-దర్శి

నగర పంచాయతీలోని పలు బజారులలో సిమెంట్ రోడ్డు దగ్గర వేసిన వంతెనల వద్ద గుంతలలో కంకర, సిమెంట్, ఇసుక కలిపి వంతెనల వద్ద ఉన్న గుంతలు మంగళవారం పూడ్చారు. సంవత్సరాల తరబడి సిమెంట్ రోడ్డు పగుళ్ల ఇచ్చి, రోడ్లపై వాహనాలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య స్పందించి నప్టాల దగ్గర గుంతలు పడిన ప్రాంతంలో కంకర, సిమెంట్, ఇసుక కలిపి మరమత్తులు చేస్తున్నారు. ఇటీవల వెలమవారివీధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గుంతలపడి వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నట్లు పంచాయతీ అధికారి దృష్టికి తీసుకుపోగా స్పందించిన అధికారులు వంతెనలు వద్ద గుంతలు పూడ్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సర వేడుకలను

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : సిఐ

ప్రజాశక్తి -అద్దంకి

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సిఐ కష్ణయ్య తెలిపారు. మద్యం తాగిన వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోమని తెలిపారు. అల్లర్లు సష్టించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సైలెన్సర్ లేకుండా అధిక ధ్వనులు సష్టిస్తూ బైకులు నడిపితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, నత్యాలు చేయడం, పరిమితికి మించిన ధ్వనితో డీజే లు ఏర్పాటు చేయడం, బాణాసంచా కాలుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించిన, మహిళలు యువతులను వేధించిన కఠిన చర్యలు తప్పవన్నారు.



మాట్లాడుతున్న సిఐ

ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని యువతకు సూచించారు. అన్ని గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో గ్రామ లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సిఐ కష్ణయ్య తెలిపారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బూచేపల్లి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ఇన్ఒన్ స్టడీ మెటీరియల్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ అంద జేసేం దుకు కృషి చేసి బివి. కృష్ణారెడ్డికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పెంట్యాల గంగాధర్, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దాతలు జడ్పి చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు జడ్‌పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి దంపతులు, మరో 20 కుటుంబాల వారు వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బట్టు మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆనందబాబు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో శిరందాసు సూర్య మనోహార్,ఉగ్గి హనుమంతరావు ,బట్టు రాజేష్, తిరువీదుల రామ సుబ్బారావు, కొసనం రామారావు, బట్టు రామచంద్రరావు, జొన్నాదుల రామారావు, తిరువీదుల పాపారావు, ఇబ్రహీం బేగ్, షేక్ హఫీజ్, గుంటూరు వెంకటేశ్వర్లు, లింగం రాజునాల, నీలా నాగేంద్రం, కనపర్తి నాగేంద్రబాబు దీపాల శివప్రసాద్, దీపాల భాల తేజస్వి ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ణ శ్రీనివాసరావు, కనపర్తి సుందరరావు, జంగం సాంసన్, పోకూరు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్ర ప్రజలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం రోజున ఎవరూ కూడా తనను కలిసేందుకు క్యాంపు కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు.చంద్రన్న పాలనలో స్వర్ణాంధ్ర ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు నిచ్చారు.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-చుండూరు

మండల పరిధిలోని మండూరు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా అందజేశారు. ఇంటింటికీ వెళ్లి వద్దులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

పర్చూరు : లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ అందజేశారు. పర్చూరు సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు ఎంపిడిఒ పింఛన్లు పంపిణీ చేశారు.

బాపట్ల : ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు



వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



బాపట్లలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు. అధికారులతో పిట్టల వాని పాలెం మండలంలో నరేంద్ర వర్మ పింఛన్లు అందజేశారు. అనంతరం ఖాజీపాలెంలో మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రామకష్ణ , శ్రీనివాసరాజు , ఖాజీపాలెం గ్రామ టిడిపి ప్రెసిడెంట్ దండు శ్రీనివాసరాజు , కష్ణమూర్తి పాల్గొన్నారు.

వేగంగా రహదారి నిర్మాణం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని ఐలవరం ప్రధాన రహదారిని రూ.50 లక్షలతో సిసి రోడ్డుగా నిర్మిస్తున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామం వెలుపలగా ఉన్న కాలువ కట్ట రహదారిని గ్రామస్తులు రాకపోకలకు వినియోగించుకున్నారు. రహదారి నిర్మాణ సమయంలో నాలుగు రోజులపాటు వర్షాలు,చిరు జల్లులు కురిశాయి. దీంతో కాలువ కట్ట రహదారి వర్షానికి తడిచి ప్రయాణానికి ఆటంకంగా మారింది. దీంతో గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు స్పందించి కాలువ కట్ట రహదారిపై బుసకను తోలించి చదును చేయించారు. గ్రామస్తుల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చూశారు. ప్రస్తుతం సీసీ రహదారి నిర్మాణం కూడా పూర్తి కావడంతో



రహదారిని నిర్మిస్తున్న కూలీలు

గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. మరో పది రోజులు పాటు సిసి రహదారికి నీరు పెట్టి క్యూరింగ్ చేసిన అనంతరం రాకపోకలు కొనసాగించేందుకు వీలు కలుగుతుందని పంచాయతీరాజ్ శాఖ ఎఇ రామచంద్రరావు తెలిపారు.

స్వీట్ దుకాణాలు ఏర్పాటు

ప్రజాశక్తి -పర్చూరు

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని స్వీట్ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆ దుకాణాలను అందంగా అలంకరిం చారు. వివిధ రకాల స్వీట్లను తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నారు. పర్చూరు బొమ్మల సెంటర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వీట్ హోమ్ యజమాని సమ్మెట శ్రీనివాసరెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ నూతన సంవత్సర



పర్చూరులో ఏర్పాటు చేసిన స్వీట్ దుకాణం

సందర్భంగా 60 రకాల స్వీట్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. బెంగాలీ పాన్ ఖాజా, బర్ఫీ, నేతి మిల్క్ లడ్డూ, ఖర్జూర కళాకాని, క్యారెట్ కళాకాని, పిస్తా కళాకాని స్వీట్లను ప్రత్యేక తయారు చేసినట్లు తెలిపారు. అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల స్వీట్లు కలిపి కిలో రూ.360 విక్రయిస్తున్నట్లు తెలిపారు.



విద్యార్థుల జాబితాను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

5న మెరిట్ టెస్ట్

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి,జె.పంగులూరు ,ఇంకొల్లు మండలాలలోని ప్రభుత్వ హైస్కూల్, ఎయిడెడ్ హైస్కూల్స్ చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ మెరిట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ వారి మిత్ర బందం తెలిపారు. పరీక్షకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల జాబితాను విద్యోన్నతి ఫౌండేషన్‌కు ఈనెల 2లోపు అందజేయాలన్నారు. అద్దంకిలోని బాలుర హైస్కూల్‌లో జనవరి 5న ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకూ ఆబ్జెక్టివ్ టైపులో 60 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రాష్ట్ర బుద్ధిష్ట సొసైటీ ఉపాధ్యక్షులు తాళ్లూరు బాబూరావు కందిమళ్ల రత్తయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అనగాని శివప్రసాద్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రజాశక్తి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్, నిజాంపట్నం జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్యతో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజాశక్తి మహిళలకు ప్రాధాన్య తనిస్తూ ప్రత్యేకంగా క్యాలెండర్‌ను రూపొందించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నసునీల్ కుమార్,పి.గంగరాజు పాల్గొన్నారు.



యూనిఫాం అందజేస్తున్న నాయకులు

డ్రైవర్లకు యూనిఫాం అందజేత

ప్రజాశక్తి -నిజాంపట్నం

నూతన సంవత్సరం సందర్భంగా మోగధరమ్మతల్లి ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) డ్రైవర్లకు కాకి యూనిఫాం,స్వీట్లు అందజేశారు. మోపిదేవి హరినాథ్ బాబు, సిఐటియు జిల్లాఅధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, స్థానిక పెద్దల చేతుల మీదుగా యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు యూనిఫాం ఎంతో అవసరమని తెలిపారు. ఆటోడ్రైవర్లు క్రమశిక్షణతో జీవించాలన్నారు. ప్రతి డ్రైవరు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోగధరమ్మ తల్లి ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పి.సురేష్, బాపట్ల జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రహ్లాదుడు, స్థానిక పెద్దలు ప్రసాద్, వాసుదేవం,మరక,శ్రీను,భూ శంకర్,చంటి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం' సమగ్రాభివృద్ధికి చర్యలు

- స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక శ్రద్ధ
- కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-2047ను జిల్లాలో అమలు చేయటంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఐదేళ్ళ కాలంలో 15 శాతం జిడిపి సాధనకు కృషి చేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా 'ప్రజాశక్తి'తో పలు విషయాలు వెల్లడించారు.

రాష్ట్రంలో అతి పెద్ద జిల్లా ప్రకాశం జిల్లా అని, జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మానవ వనరులు, పర్యాటకంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో గ్రానైట్, ఆక్వా, పొగాకు రంగాలతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్నాయన్నారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ఎంపిక చేసిన రంగాలలో అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రచించామన్నారు. ఆయా శాఖల అభివృద్ధికి ఇండికేటర్లు నిర్ణయించి వాటి అమలు దిశగా చర్యలు తీసుకంటున్నామన్నారు. పారిశ్రామికంగా వృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు అభిరుచులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసి అభ్యర్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 అమలుకు ఇప్పటికే ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు చేపట్టి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామన్నారు.



కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాప్రతినిధులు ఇచ్చిన సలహాలు, సూచనలను వీటికి పొందుపరచి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి అమలుకు కృషి చేస్తున్నామన్నారు.

15 శాతం జిడిపి సాధన లక్ష్యం

జిల్లాలో వచ్చే ఐదేళ్ళ కాలంలో 15 శాతం స్థూల జాతీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) సాధన లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, పరిశ్రమలు, పర్యాటకం, గనులు, భూగర్భ జలాలు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, డిఆర్డిఏ, డ్వామా వంటి రంగాలలో జిడిపి సాధన లక్ష్యంగా అధికారులకు ఇండికేటర్లు నిర్దేశించామన్నారు. అందరి సహకారంతో జిల్లాలో జిడిపి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం-2025 సందర్భంగా జిల్లా ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విల సిల్లాలని ఆమె కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న వారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మంత్రి స్వామి



ప్రజాశక్తి-టంగుటూరు

ప్రకాశం జిల్లా ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కూటమి పాలన ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

జిల్లాలో 90.19 శాతం పింఛన్ పంపిణీ

కలెక్టర్ వెంకటమురళి



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని బాపట్ల కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లావ్యాప్తంగా కొనసాగింది. ఇందుకోసం నియమించ బడిన మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ పింఛన్ సవ్యంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు. నగదు పంపిణీ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పర్యవేక్షించారు. ఎక్కడ ఎలాంటి సమ స్యలు రాకుండా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. 90.19 శాతంగా పింఛన్ పంపిణీ జరగడంతో బాపట్ల జిల్లా రాష్ట్రంలో ఎనిమిదో స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ తెలిపారు.

గతం కంటే నేరాలు తగ్గాయి..

- డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు..
- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి
- ఎస్పీ తుషార్ డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరంలో నేరాలు తగ్గించగలిగామని ఎస్పి తుషార్డూడి తెలిపారు. డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో ఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. వార్షిక నేర నివేదికను వివరించారు. ప్రతి వారం "వీక్లీ ప్లాన్ అఫ్ యాక్షన్" ఏర్పాటు చేసుకొని లాడ్జిలు, దాబాలు, రెస్టారెంట్లు తనిఖీ నిర్వహించడం, రిసార్ట్, రెస్టారెంట్లను సోదా చెయ్యడం, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను చేరువ చేసేందుకు 'పల్లె నిద్ర' అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో ఒక రోజు బసచేసి స్థానిక ప్రజలతో సమావేశమై అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకొని స్థానికంగా వున్న వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పెరిగిన సైబర్ నేరాలు

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, లేదా 1930 సైబర్ సెల్ నెంబర్ కు కాల్ చెయ్యాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని తెలిపారు. ఈ సంవత్సరంలో మొత్తం 531 మహిళలపై జరిగిన నేరాలు నమోదు అయ్యాయి. గత సంవత్సరం 659 కేసులతో పోల్చి చూస్తే 19 శాతం తగ్గుదల ఉంది. పాఠశాల స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, బాధితులకు మనోధైర్యం నింపడం, కుటుంబ కౌన్సలింగ్ ద్వారా ఇది సాధ్యమైంది.



ఎస్పీ తుషార్ డూడీ

తగ్గిన రోడ్డు ప్రమాదాలు

ఈ సంవత్సరంలో మొత్తం 211 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు, 298 ప్రాణాతకం కాని రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. గత సంవత్సరంలో 213 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు, 354 ప్రాణాతకం కానీ రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. జిల్లా ఎస్పి కార్యాలయంలో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మొత్తం 2,040 పిటిషన్లు అందాయి. వాటిలో 1,782 పిటిషన్లు పరిష్కరించబడ్డాయి. కార్తీక మాసం ఉత్సవాల సందర్భంగా సూర్యలంక బీచ్, బాపట్ల రూరల్ పరిధిలో, రెండు లక్షల మంది భక్తులు పవిత్ర కార్తీక మాస స్నానాలు నిర్వహిస్తున్న సమయంలో డ్రోన్ పర్యవేక్షణ ఒక కీలక మార్పును తీసుకొచ్చింది. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఈ సాంకేతికతను ఉపయోగించి భద్రతను అందించేందుకు, ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు అత్యవసర సేవలకు డ్రోన్లు ఉపయోగపడ్డాయని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంలో

బాపట్ల జిల్లా భేష్

సిసిఎల్ఏ డిప్యూటీ కమిషనర్ జయలక్ష్మి కితాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవెన్యూ సదస్సులు, రీసర్వేలలో నమోదయ్యే అర్జీల పరిష్కారంలో బాపట్ల జిల్లా భేష్ అని సిసిఎల్ఏ డిప్యూటీ కమిషనర్ జయలక్ష్మి ప్రశంసించారు. రెవెన్యూ సదస్సులు, భూముల రీసర్వేపై సిసిఎల్ నుంచి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులు, రీసర్వేల లో బాపట్ల జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని జయలక్ష్మి కితాబిచ్చారు. జిల్లాలో ఇప్పటివరకు 4,961 అర్జీలు నమోదు కాగా 98 శాతం పరిష్కరించడంపై జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. సదస్సులు ముగిసే వరకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె సూచించారు. రెవెన్యూ సదస్సులపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యలను పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. భూ సమస్యల పరిష్కారంలో ప్రజల సంతప్తి స్థాయి మరింత మెరుగ్గా ఉండేలా తహ శీల్దార్లు పని చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి భూములను తొలగించిన సంబంధిత దస్త్రాలను పున్ణపరిశీలించాలన్నారు. జనవరి మొదటి వారంలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

సరిహద్దు రాళ్లపై బొమ్మలను తొలగించే ప్రక్రియ బాపట్ల జిల్లాలో 64 శాతం పూర్తి చేయడం అభినందనీయమని రీ సర్వే అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ ప్రభాకర్రెడ్డి అన్నారు. బాపట్ల జిల్లాలో శరవేగంగా ఈ ప్రక్రియ జరగడం అభినందనీమన్నారు. ఇదే మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రీసర్వేపై క్షేత్రస్థాయి లో పనిచేసే రెవిన్యూ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. బాపట్ల జిల్లాలో నాణ్యత ప్రమాణాలతో పరిష్కార ప్రక్రియ జరుగుతుందని అభినందించారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్గౌడ్ పాల్గొన్నారు.